
CHALLAPALLI SUGARS LIMITED

శ్రీ జగజ్జననీ

శ్రీ వికారి సంవత్సర సిద్ధాన్త ఘంటల పఞ్చాఙ్గము

9 - 4 - 1959
మొదలు



28 - 3 - 1960
వరకు

శాలివాహనశకము
1881

IVARAMAPRASAD BAHADUR, M. L. A.
AIRMAN, BOARD OF DIRECTORS

CALCULATED BY SIDDHANTI L. V. SUBRAHMANYA SASTRY

శ్లో॥ బీజాపూరగదేక్షు కార్ముకరుచచ్చక్రాబ్జ పాశోత్పల వ్రీహ్యగ్రస్వ విషాణరత్నకలశ ప్రోద్యత్కరాం భోరుహః । ధ్యేయో వల్లభయా సపద్మకరయాశ్లిష్టోజ్జ్వల ద్భూషయా విశ్వోత్పత్తి విపత్తి సంస్థితికరో విఘ్నేశ ఇష్టార్థదః (యీ శ్లోకార్థము పంచదార వివరణయందు పేజీ 21 చూడదగును)

నవగ్రహ స్తోత్రము

శ్లో॥ జపాకుసుమ సఙ్కాశం కాశ్యపేయమ్మహాద్యుతిం । తమోరిం సర్వపాపఘ్నం ప్రణతోస్మి దివాకరం. 1
దధిశఙ్ఖతుషారాభం క్షీరార్ణవ సముద్భవం। నమామి శశినం సోమం శమ్భోర్మకుట భూషణం 2
ధరణీగర్భసమ్భూతం విద్యుత్కాన్తి సమప్రభం । కుమారం శక్తిహస్తన్తమ్మఙ్గళం ప్రణమామ్యహం. 3
ప్రియంగుకలికాశ్యామం రూపేణా ప్రతిమం బుధం । సౌమ్యం సౌమ్యగుణోపేతం తం బుధం ప్రణమామ్యహం 4
దేవానాఞ్చ ఋషీణాఞ్చ గురుఙ్కాఞ్చనసన్నిభం । బుద్ధిభూతం త్రిలోకేశం తన్నమామి బృహస్పతిం. 5
హిమకుందమృణాళాభం దైత్యానామ్పరమంగురుం । సర్వశాస్త్రప్రవక్తారం భార్గవమ్ప్రణమామ్యహం. 6
నీలాంజనసమాభాసం రవిపుత్రం యమాగ్రజం । ఛాయామార్తాండ సమ్భూత న్తన్నమామి శనైశ్చరం. 7
అర్ధకాయమ్మహావీర్యంచన్ద్రాదిత్య విమర్దనం । సింహికాగర్భ సమ్భూత న్తం రాహుమ్ప్రణమామ్యహం, 8
పలాశపుష్పసఙ్కాశం తారకాగ్రహమస్తకం । రౌద్రం రౌద్రాత్మకం ఘోరం తం కేతుమ్ప్రణమామ్యహం. 9
ఇతి వ్యాసకృతం స్తోత్రం యః పఠేత్సు సమాహితం । దివావా యదివా రాత్రౌ గ్రహశాంతిర్భవిష్యతి. 10

ఈ నవగ్రహస్తోత్రమును నిత్యము పఠించిన ఆయురారోగ్యైశ్వర్యములు, ఇష్టకామ్యార్థసిద్ధియు కల్గును గ్రహనక్షత్రజనిత దోషములు శమించును నవగ్రహ జపసంఖ్యాపరిమితి. రవి 7 వేలు, చంద్ర 10 వేలు, కుజ 11 వేలు, బుధ 4 వేలు, గురు 19 వేలు, శుక్ర 16 వేలు, శని 23 వేలు, రాహు 18 వేలు, కేతు 17 వేలు, మృత్యుంజయ, వనదుర్గా, చండీ, విష్ణు, శివ, త్ర్యంబక, సుబ్రహ్మణ్య, జపములు ఈగ్రహజపప్రతినిధిగా


శ్రీ రస్తు

శ్రీ మహాగణాధిపతయేనమః

శ్రీ వికారి సంవత్సర సిద్ధాన్త ఘంటల పఞ్చాఙ్గము

శ్రీ మహిషాసురమర్దనీ, శ్రీ జగజ్జననీ

శ్లో॥ లక్ష్మీంసమస్తామరసారభూతాం । అష్టా దశోద్దండ భుజాంసుపీతాం । సింహాధియుక్తాం మహిషాసురాన్తాం । నమామ్యహం చేతసిచండికాంతాం॥



శ్లో॥ విద్యాప్రదాన సమయే శరదిందు శుభ్రాం । లక్ష్మీప్రదా సమయే నవవిద్రుమాభాం । విద్వేషగర్వ విలయేతుతమాల నీలాం । దేవీం త్రిలోకజననీ మహమాశ్రయామి.

శ్లో॥ చతుర్భుజే చంద్రకళావతంసే కుచోన్నతే కుంకుమరాగశోణే । పుండ్రేక్షుపాశాంకుశపుష్పబాణహస్తే నమస్తే జగదేక మాతః (ఈ శ్లోకార్థము పంచదార వివరణయందు పేజీ 21 చూడనగును.)

శ్లో॥ శారదా శారదాంభోజవదనావదనాంబుజే । సర్వదా సర్వదాస్మాకం సన్నిధిస్సన్నిధింక్రియాత్॥

శ్లో। శ్రీమద్భానుకులాబ్ధిచంద్ర ... పాదాబ్జ। శ్రీ గోత్రాతిశయా మన హారవిభా శ్రీవత్స వక్షా ... । శ్రీమద్రామ నృపాల శేఖర ... సింధో ఉద్యమే । సంస్తుత్యాబ్ద ఫలంశివం ... మాకర్ణ్య —ం

పఞ్చాఙ్గ శ్రవణఫలము

శ్లో॥ తిథేశ్చ శ్రియామాప్నోతి వారా దాయుష్యవర్ధనం । నక్షత్రాద్ధరతే పాపం యోగాద్రోగనివారణం। కరణాత్కార్య సిద్ధిశ్చ పఞ్చాఙ్గస్య ఫలమ్త్విదం॥ యశ్శృణోతి మధుశుక్లపక్షకే । వర్గ నాథ సచివాదికమ్ఫల ప్రాప్నుయా ద్దురితముక్త విగ్రహా । శ్చాయురర్థ మతులం యశస్సుఖం

పఞ్చాఙ్గమనుండి తిథి, నక్షత్ర, యోగ వారం, కరణముల సముదాయమునకు చెందిన యోగరూఢి శబ్దము ఈ పంచాంగమునందు తిథి నక్షత్ర యోగ కరణాదికము, గ్రహప్రవేశాదులు ఘంటలలో చూపబడనవి ఘంట అనగా ఘ 2-30 విఘ (రెండున్నర ఘడియలు) దీనినే సంస్కృతభాషయందు హోరా అందురు దీనినిబట్టియే (హవర్) అను ఇంగ్లీషుశబ్దం ఉత్పన్నమయినది, ఈ పంచాంగమందలి పారిభాషికములు ఉ-ఉదయం, ప-పగలు, మ-మధ్యాహ్నం, సా-సాయంత్రం, రా-రాత్రి, తె-తెల్లవారుఝాము, వ-వర్జ్యం, మొ-మొదలు, కు-వరకు, శేవఉ-శేషవర్జ్యం ఉదయం, అమృ-అమృతకాలము, అమృతకాలమందు మంచిపనులుచేయుట ప్రశస్తము దీనియొక్క ప్రారంభకాలము చూపబడును ప్రారంభమునుంచి సుమారు ఘం 1-28 ని మొ ఘం 1-47 ని,లకు ఉండును, అయా నక్షత్రముల ఆద్యంతమునుబట్టి విషలేక వర్జ్యం, అమృ , కాలముల పరిమితి నిర్ణయించుకొనవలెను, ఆద్యంతములో $\frac{1}{15}$ వంతు దానిపరిమితి వర్జ్యకాలము యెంత పరిమితి కలదో అంత పరిమితి అమృతకాలమునకుకూడా వుండును భో-లగ్నభోగ్యం.

తిథి	నక్షత్రము	యోగము	కరణము	నక్షత్రము	యోగము
1 ప్రతిపత్తు	1 అశ్విని	విష్కంభము	బవ	17 అనూరాధా	వ్యతీపాత్
2 ద్వితీయా	2 భరణీ	ప్రీతి	బాలవ	18 జ్యేష్ఠా	వరీయాన్
3 తృతీయా	3 కృత్తికా	ఆయుష్మాన్	కౌలవ	19 మూలా	పరిఘ
4 చతుర్థీ	4 రోహిణీ	సౌభాగ్యం	తైతుల	20 పూర్వాషాఢా	శివ
5 పంచమీ	5 మృగశీర్షా	శోభనం	గరజి	21 ఉత్తరాషాఢా	సిద్ధం
6 షష్ఠీ	6 ఆర్ద్రా	అతిగండం	వణిజి	22 శ్రవణం	సాధ్యం
7 సప్తమీ	7 పునర్వసూ	సుకర్మం	భద్ర	23 ధనిష్ఠా	శుభం
8 అష్టమీ	8 పుష్యమీ	ధృతి	శకుని	24 శతభిషం	శుక్లం
9 నవమీ	9 ఆశ్లేషా	శూలం	చతుష్పాత్	25 పూర్వాభాద్రా	బ్రహ్మం
10 దశమీ	10 మఘా	గండం	నాగవం	26 ఉత్తరాభాద్రా	ఐంద్రం
11 ఏకాదశీ	11 పూర్వాఫల్గునీ	వృద్ధి	కింస్తుఘ్నం	27 రేవతీ	వైధృతి
12 ద్వాదశీ	12 ఉత్తరాఫల్గునీ	ధ్రువం			
13 త్రయోదశీ	13 హస్తా	వ్యాఘాతం			
14 చతుర్దశీ	14 చిత్తా	హర్షణం			
15 పూర్ణిమా	15 స్వాతీ	వజ్రం			
30 అమావాస్యా	16 విశాఖా	సిద్ధి			

నక్షత్రాద్యంతము తెలుసుకొనుటకు పూర్వాదిన నక్షత్రము, వర్తమాన నక్షత్రములయొక్క హెచ్చు తగ్గులను గం. 24_0 అలో కలుపుట, తీసుచుట, చేసిన వర్తమాన నక్షత్ర ఆద్యంతము వచ్చును.

* శ్రీ వికారి సంవత్సర ఫలితాంశము *

పేరుకు వికారి అయినను ప్రజలకు పైత్యాది రోగములు కలిగినను సస్యాభివృద్ధి, మంచి వర్షములు కలుగుటచేతనూ, ధరలు బాగా వుండుటచేతనూ ఫలితాంశము ప్రజలు సంతోష సౌఖ్యములను పొందెదరు. సంవత్సరాధిపతి గురుడు శుభగ్రహము అగుట ముఖ్యముగా గమనించతగినది. మంత్రి క్రూరుడు రాజు డగుటచే చోరాగ్ని బాధలు, ఉష్ణాధిక్యము కలుగుచున్నను పై కారణముచే వెంటనే ఉపశమించును. నవనాయకులలోనూ శుభగ్రహములకు 7 ఆధిపత్యములు వచ్చుటయూ, విశేషించి ఒక్క చంద్రునకే 5 ఆధిపత్యములు వచ్చుటయూ, దేశము ఉపద్రవాదులు లేక ప్రశాంతముగా యుండుననుటను అంశమును సూచించుచున్నవి. ద్రవ్యసమృద్ధి కలిగి వ్యాపార, వ్యవహారములు చక్కగా జరుగును. వస్త్రములకు ధరలు తగ్గును. లోహములు, రత్నములు ధరలు అధికముగా యుండును. ప్రజలు దైవభక్తి కలిగి యుందురు. 13-4-1959 లవి మేషసంక్రాంతియు, 11-5-1959 కృత్తికా ప్రవేశము (కర్తరియు), 1-6-1959 మృగశిరాకార్తెయు, 22-6-59 ఆర్ద్రాప్రవేశమును, 14-1-1960 మకర సంక్రాంతియు కలుగును. 20-8-59 గురువృశ్చికరాశి ప్రవేశముచే భీమనది (Bhima River) పుష్కరమున్ను, 23-8-59 నుంచి 5-9-59 వరకు పశ్చాదస్తమిత శుక్రమౌఢ్యమి. 2?-11-59 నుంచి 17-12-59 వరకు పశ్చాదస్తమిత గురుమౌఢ్యమియు కలుగును. 7 వీసముల వర్షము, 11 వీసములు పంట కలిగి ప్రజలు సుఖింతురు.

స్వస్తి సర్వేషాం సమస్తసన్మంగళాని భవంతు.

* శ్రీ వికారి సంవత్సర పఞ్చాఙ్గపీఠికా *

శ్లో॥ వాగీశాద్యాస్సుమనసః సర్వార్థానా ముపక్రమే । యన్నత్వాకృతకృత్యాస్స్యు స్తన్నమామి గజాననం॥

శ్లో॥ అచిన్త్యా ఽవ్యక్తరూపాయ నిర్గుణాయ గుణాత్మనే । సమస్త జగదాధారమూర్తయే బ్రహ్మణే నమః॥

అథాస్మిన్ భారతదేశే లోక వ్యవహారార్థం చాన్ద్రమానోబ్దో గ్రాహ్యః । భారతదేశమందు లోక వ్యవహారముకొరకు మాసములు, తిథులు వగైరాలు చాన్ద్రమానముచే గ్రహించవలెను. చాన్ద్రమానముచే ది 9-4-1959 నుంచి 28-3-1960 వరకు వికారి సంవత్సరము. శేషాచలస్య దక్షిణదేశే సౌరమానాబ్దో గ్రాహ్యః । శేషాచలమునకు (తిరుపతికి) దక్షిణమున యుగ, సంవత్సర, అయన, ఋతు, రాశి సంక్రమణ ప్రవేశాదికము సౌరమానముచే గ్రహించవలెను. సౌరమానముచే ది 14-4-1959 నుంచి 13-4-1960 వరకు వికారిసంవత్సరము. వింధ్యస్యోత్తరదేశే బార్హస్పత్యమానాబ్దో గ్రాహ్యః । వింధ్యకు (నాగపూర్, పూరీ) కి ఉత్తరమున బృహస్పతి మధ్యమరాశి ప్రవేశముచే బార్హస్పత్యమానాబ్దము గ్రహించవలెను. బార్హస్పత్యమానముచే అబ్దాది 18-12-1959 వరకు సౌమ్యసంవత్సరము, 18-12-1959 నుంచి అబ్దాంతము సాధారణసంవత్సరము. సర్వత్ర గురూదయశావత్ జ్యేష్ఠాబ్దః. ఆస్యసమస్తకల్యాణ భాజనస్య సకల శ్రౌత, స్మార్త, నిత్యనైమిత్తిక, కామ్య, కర్మానుష్ఠాన హేతుభూతస్య । అద్యబ్రహ్మణః ద్వితీయ పరార్థే శ్వేతవరాహకల్పే వైవస్వత మన్వంతరే, అష్టావింశతితమే కలియుగేషష్ట్యుత్తర పంచసహస్ర సంఖ్యాకే చాంద్రమానేన హరిహరాత్మక ఖండే పితృదేవతాక సప్తమయుగాంతర్గత చంద్రదేవతాక

ఇడావత్సర సంజ్ఞిత వికారి సంవత్సరస్య। సమస్తకల్యాణములతో కూడినటువంటిన్ని సమస్తములైన శ్రౌత, స్మార్త, నిత్య, నైమిత్తిక, కామ్యము అను 5 రకముల కర్మాచరణకు కారణమైనటువంటిన్ని శ్వేతవరాహ కల్పములో వైవస్వత మన్వంతరమందలి 28 వ కలియుగములో 5060 సంవత్సరములై చాన్ద్రమానముచే హరిహరాత్మక ఖండమునందు పితృదేవతాసంబంధమైన సప్తమయుగములో చంద్రదేవతాసంబంధమై ఇడావత్సరమను పేరుగల వికారి సంవత్సరమునకు

కల్పాదిగత సౌరాబ్దములు	197,29,49,060	శాలివాహనశకాబ్దాః	1881
సృష్ట్యాది	195,58,85,060	ప్రభవాదిగతాబ్దాః	32
హరిశ్చంద్రాబ్దాః	2,38 24,202	శ్రీ విద్యాశంకర	2166
నలచక్రవర్త్యబ్దాః	1,36,28,909	శ్రీ విద్యారణ్య	626
శ్రీరామావతారాబ్దాః	1,75,58,060	భారతస్వాతంత్ర్యాబ్దాః	11 & 12
సూర్యసిద్ధాంతప్రారంభాబ్దాః	21,65,060	ఆంగ్లేయ (క్రీస్తాబ్దాః)	1959 & 1960
భరతాబ్దాః	5103	ఫసలి	1868 & 1869
కలియుగాది	5060	దల్లపల్లి షుగర్స్ లిమిటెడ్ ప్రారంభాబ్దాః	2 & 3
విక్రమార్కశకాబ్దాః	2017		

కల్పాది సావనాహర్గణము 7,0636920241, సృష్ట్యాదిసావనాహర్గణము 714401141840.
కల్యాది సావనాహర్గణము 1848403, భారతస్వాతంత్ర్యాద్యహర్గణము 4256.

స్వదేశీయ మధ్యమ రవి 353-40-9. స్ఫుటరవి 345-172 మధ్యమ చంద్ర 13-22-59. మధ్యమ కుజ 94-11-6. మధ్యమ గురు 218-54-33. మధ్యమ శని 242-37-41. అయనాంశ 23-46 రేఖాంశ 82½, లంకోజ్జయినీ నుం అక్షాంశ 16½. స్ఫుటబుధ 338.070. స్ఫుటశుక్ర 30.185. స్ఫుటకుజ 66.752. స్ఫుటగురు 217.840. స్ఫుటశని 253.018.

* చాన్ద్ర, సౌరమానములచే వికారి సంవత్సర ఫలము *

వికారి సంవత్సరమునందు జనులు పైత్య రోగములచే వికారములను పొందుదురు. సముద్రాంత భూమండలము చక్కగా వర్షించును. అన్నివిధములైన సస్యములు అభివృద్ధిగా యుండునుగాని సమస్త జనులు అనేకములైన శోకబాధలు కలవారగుదురు.

* బార్హస్పత్యమానముచే సౌమ్య, సాధారణ సంవత్సర ఫలము *

మంచి వర్షము కురియును సస్యాభివృద్ధి. ధరలు బాగా యుండును. భూపతులు తమ మార్గమందు ధర్మచింతన కలిగి దోషములు, వైరములు లేనివారై ఉత్సవాదులచే సౌమ్యముగా సుఖించెదరు. విప్రులు యాగములు చేయుదురు.

* గురూదయముచే జ్యేష్ఠాబ్ద ఫలము *

ధర్మమార్గమందున్న నృపులు పరులచే పీడింపబడుదురు. చెట్లు, చేమలు, లతాదులు వృద్ధి పొందును. సస్యములకు నాశనము కలుగును.

* రాజాది ఫలములు *

రాజు : గురుడు. ద్విజులు తమ ధర్మమును పాటించుచూ సత్కార్యములు చేయుదురు. ప్రజాపాలకులు నీతి కలిగియుండెదరు. సువృష్టి, సుభిక్షము, క్షేమారోగ్య సుఖములు కలుగును. ఈ ఫలితములు కాశ్మీర్, గిల్గిట్, అడక్ వాలీ, ఒరిస్సా, హస్తినాపురము, ద్వారకా, బీరార్, వార్ధాలయందు మధ్యప్రదేశములయందు 9-4-1959 నుంచి విశేషముగా వర్తించును.

మంత్రి : కుజుడు. అగ్నిభయములు, చోరభయములు, యుద్ధములు కలుగును. పట్టణ, గ్రామ, వనాదులు దహింపబడును. స్వల్పవృష్టి, సర్వసస్యములు శోషించును. ఈ ఫలితములు బెంగాల్ ఉత్తర ప్రాంతమున, పూరీ, ఒరిస్సా, ఆస్ట్రియా, బాల్కన్, పోలాండ్ ప్రాంతములయందు, దివితాలూకాయందు 14-4-1959 నుంచి వర్తించును.

సేనాధిపతి : చంద్రుడు. అధిక వర్షము. ధరలు జాస్తిగాయుండును. జనులు ఆరోగ్యులై సుఖించెదరు. గోవులు సంపూర్ణ క్షీరప్రదములగును. ఈ ఫలితములు దేశమంతటికి వర్తించుచూ విశేషించి గుజరాత్, యూరప (పాకిస్థాన్) లకు 1[illegible]-8-59 నుంచి వర్తించును.

సస్యాధిపతి : శుక్రుడు. మెట్ట, మాగాని ధాన్యములు బాగుగా పండును. తెల్లనేల బాగుగా పండును. పుష్ప ఫల సమృద్ధి. ఈ ఫలితములు నార్త్ బెంగాల్, బీరార్, పూరీ ప్రాంతములను, కృష్ణా గోదావరీ జిల్లాలయందు 16-7-1959 నుంచి వర్తించును.

ధాన్యాధిపతి : బుధుడు మేఘములు వాయువిడిచి మున్నై మాధ్యమవర్షము నిచ్చును. ప్రజలు భయోద్రిక్తులగుదురు. సన్నధాన్యము, జొన్న మధ్యమముగా పండును. ఈ ఫలితములు సర్వదేశములకు వర్తించుతూ మధ్యప్రదేశ్ కు విశేషించి 16-1-59 నుంచి వర్తించును.

అర్ఘ్యాధిపతి : చంద్రుడు. మేఘములు బాగుగా వర్షించును. గోవులు క్షీరప్రదము అగును. సర్వ సస్యములు అభివృద్ధిగా యుండి ధరలు వృద్ధిగా యుండును. ప్రజలు సుఖించెదరు. ఈ ఫలితములు సర్వదేశములకును 15-6-59 నుంచి.

మేఘాధిపతి : చంద్రుడు. ప్రజలకు అనుకూలమైన వర్షము కురియును. ధరలు పెరుగును. సమస్త ధాన్యాదులు బాగుగా ఫలించును. గోవులు సమృద్ధిగా పాలనిచ్చును. ఈ ఫలితములు సర్వదేశము లకు 22-6-59 నుంచి.

రసాధిపతి : రవి. నెయ్యి, కొబ్బరికాయలు, నువ్వులు, వేరుసెనగ, నేతివికారములు, నూనెలవికారములు, బెల్లము, తేనె, పంచదార, ఎరుపు వస్తువుల ధరలు తగ్గును. చందనగంధము, గుగ్గిలము. పంచమపువ్వు వస్తువులు శాఖీగింజలు సమృద్ధిగా ఫలించును. ఈ ఫలితములు చైనా, ఖాన్ పూర్, అంగపురి, తూర్పుబెంగల్, మాల్వా ప్రాంతములందు విశేషించియూ 17-10-59 నుంచి సర్వదేశములకు వర్తించును.

నీరసాధిపతి : గురువు. వక్కలు, రత్నములు, బంగారము, పట్టువస్త్రములు, ఉన్నివస్త్రములు, పుష్పములు, పసుపు, పసుపుపచ్చని వస్త్రములకు ధరలు పెరుగును. మంచిగంధము వృద్ధిపొందును.

ద్విజాలు సుఖవంతులగుదురు. ఈ ఫలితములు సౌత్ బీహార్, నార్త్ బెంగాల్, పూరీ ప్రాంతమున, మధ్య ప్రదేశమునందు 14-1-60 నుంచి వర్తించును.

ధాన్యాధిపతుడు : శుక్రుడు. సర్వసస్యము సమృద్ధిగాయుండును. ప్రజాపాలకులు నీతిగలిగియుందురు. విప్రులు సత్కర్మలు చేయుదురు. ఈ ఫలితములు విశేషముగా భాగల్పూర్ ప్రాంతమునను, కృష్ణా గోదావరీ జిల్లాలను 14-5-59 నుంచి వర్తించును.

పరీక్షకుడు : గురుడు. వృష్టి, సస్యము ధరలు వృద్ధిగాయుండును. ప్రజలు అన్యోన్యానురాగముతో నుండెదరు. రాజులు కలహించుచుందురు. ఈ ఫలితములు ఈస్ట్ బెంగాల్ మధ్యప్రదేశములను 17-9-59 నుంచి వర్తించును.

గణకుడు : శని. గణకులు మందబుద్ధిగలవారగుదురు. ఉలవలు, మినుములు, నువ్వులు వగైరాలు బాగుగా ఫలించును. ఈ ఫలితములు కోస్తా దేశమునను 12-2-60 నుంచి వర్తించును.

గ్రామపాలకుడు : చంద్రుడు. చోరబాధలు వుండవు. ప్రజాపాలకులు సత్యవాదులగుదురు. వృక్షజాతులు ఫలించును. ఈ ఫలితములు ఉత్తర దేశములను 16-11-59 నుంచి వర్తించును.

దైవజ్ఞుడు : చంద్రుడు. మెట్టగాని ధాన్యము సమృద్ధిగా ఫలించును. వృక్షజాతులు బాగుగా ఫలించును. సమస్త జంతువులు సుఖముగా నుండును. ఈ ఫలితములు బీహార్ నందు 13-3-60 నుంచి వర్తించును.

పశునాయకుడు : గోపాలుడు. పశువృద్ధి తృణవృద్ధి సుభిక్షము. సస్యసంపద, ధరలు బాగా యుండును.

భూవాహకుడు : కర్కోటకుడు. భూమి భయములతో యుండును. రాజులు యుద్ధకాంక్ష గలవారై యుందురు.

తమోనామక మేఘుడు : పశ్చిమదిక్కునందు ఉత్పత్తి సువృష్టి. చతురాఢక పరిమితవర్షము. మధ్యమఫలం. ఉరుములు జాస్తి, $\frac{8}{11}$ సముద్రప్రాంతమున, $\frac{10}{11}$ పర్వతప్రదేశమునందు, $\frac{3}{11}$ భూమియందు వర్షించును. ఐర్వతప్రదేశములందు అధికవర్షముగుటచేతను, మేఘోత్పత్తి పశ్చిమదిక్కున అగుటచేతను ముందుగా నదీనదములు ప్రవహించును. మెరుపులు 3, పిడుగులు 1, ఉరుములు 3, శేషోర్ధ్యలో వుండును.

* సంవత్సర ఫలములు *

అశ్వినీ, పుష్యమీ, స్వాతీ, అభిజిత్తులకు	రాజపూజ్యము
భరణీ, ఆశ్లేషా, విశాఖా, శ్రవణములకు	యుద్ధము
కృత్తికా, మఘా, అనూరాధా, ధనిష్ఠలకు	భూషణము
రోహిణీ, పూర్వాఫల్గునీ, జ్యేష్ఠా, శతభిషంలకు	రోగము
మృగశిరా, ఉత్తరాఫల్గునీ, మూలా, పూర్వాభాద్రలకు	ఆరోగ్యము
ఆర్ద్రా, హస్తా, పూర్వాషాఢా, ఉత్తరాభాద్రలకు	అర్థలాభము
పునర్వసూ, చిత్రా, ఉత్తరాషాఢా, రేవతులకు	మనస్తాపము

* కందాయ ఫలములు *

అ	భ	కృ	రో	మృ	ఆ	పు	పు	ఆ	మ	పు	ఉ	హ	చి	స్వా	వి	అనూ	జ్యే	మూ	పూషా	ఉషా	శ్ర	ధ	శ	పూభా	ఉభా	రే	
6	1	4	7	2	5	0	3	6	1	4	7	2	5	0	3	6	1	4	7	2	5	0	3	6	1	4	I
1	2	0	1	2	0	1	2	0	1	2	0	1	2	0	1	2	0	1	2	0	1	2	0	1	2	0	II
0	3	1	4	2	0	3	1	4	2	0	3	1	4	2	0	3	1	4	2	0	3	1	4	2	0	3	III

బేసి అంకెలు అధికలాభము. సరి అంకెలు సమఫలము. శూన్యము నిష్ఫలము. I సున్న వ్యాధిభయము. II సున్నలు మనస్తాపము. III స్వల్ప ఫలము. I, II, III సున్నలున్న నిష్ఫలము.

ఈ సంవత్సర ఫలితములు, కందాయ ఫలితములు, జన్మనక్షత్రము తెలిసినవారు జన్మనక్షత్రమును బట్టియు తెలియనివారు నామ నక్షత్రమునుబట్టియు ఫలితములు చూడవలెను. జన్మనక్షత్ర నామనక్షత్రములను బట్టి రాసిని నిర్ణయించుకొని ఆ రాశికి సంబంధించిన ఆదాయ వ్యయములు, రాజపూజ్యావమానములు, గోచారఫలితములు చూడవలెను.

* ఆదాయ వ్యయములు *

	ఆదా	వ్యయం		ఆదా	వ్యయం
మేష, వృశ్చికములకు	11	5	సింహమునకు	5	5
వృషభ, తులలకు	5	14	మకర, కుంభములకు	2	8
మిధున, కన్యలకు	8	11	ధను, మీనములకు	14	11
కర్కాటకమునకు	2	11			

* రాజపూజ్యావమానములు *

మేషమునకు	పూజ్య 2	అవ 4	తులకు	6	3
వృషభమునకు	5	4	వృశ్చికమునకు	2	6
మిధునమునకు	1	0	ధనుస్సునకు	5	6
కర్కాటకమునకు	4	0	మకరమునకు	1	2
సింహమునకు	0	3	కుంభమునకు	4	2
కన్యకు	3	3	మీనమునకు	0	5

* వర్షధాన్యాదులు *

వర్షము 7 ధాన్యము 11 శీతము 17 తృణం 5 ఉష్ణం 5 ఘాతం 13 ప్రజావృద్ధి 15 క్షేమం 15 రాజవిద్రోహము 11 ఉగ్రము 5 పుణ్యము [illegible] పాపము 5 వ్యాధులు 3 ఉపశమము 7 ఆచారము 19 గుప్త్వ వర్తన 9 జన్మలు 15 మరణములు [illegible] క్షేత్రోపద్రవము 5 దేశస్వాస్థ్యము 13 చోరభయము 17 నాశనము 9 అగ్నిభయము 11 నాశము 15 మృగోపద్రవము 9 మృగక్షయము 17 కీటభయము 19 నాశనము 11 మూషకోత్పత్తి 11 నాశనము 3 సర్పభయము 5 నాశనము 19 కామము 11 లోభము 15 మోహము 15 మదము 11 మాత్సర్యము 3 సుఖము 9 దుఃఖము 13 భోగము 15 ఉత్సాహము 15.

* రవిచార ఫలములు *

చైత్రశుద్ధ సోమవారము పంచమీ, ది 13-4-1959 తెల్లవారుఝామున ఘం. 3-30 లకు రవి మేష రాశి ప్రవేశము. ఫలితములు మంగళవారపు లెఖ్ఖ. అగుటచే ధరలు తగ్గుట, దుర్భిక్షము. మృగశిరా నక్షత్ర ఫలము తూర్పు అభిముఖముగా సంక్రమించుట. విరోధమున్ను. [illegible] ఫలం సువృష్టి. రాత్రి [illegible] ఫలము సస్యాభివృద్ధి క్షేమారోగ్యములు సుభిక్షము. అభివృద్ధి. ఈ మరునాడు ది 14-4-1959 మంగళవారము మేషసంక్రాంతి విషువత్పుణ్యకాలము. ఆరవ సంవత్సరాది. ఈ ఫలితములు ద్రావిడ, గౌడదేశములకు. జ్యేష్ఠబహుళ ద్వితీయా సోమవారము ది 2-6-1959 పగలు ఘం. 12-44 లకు రవి ఆర్ద్రానక్షత్ర ప్రవేశము. ఫలితములు సోమవారమగుటచే సుభిక్షము. జలసమృద్ధి. ద్వితీయ అగుటచే సస్యసమృద్ధి. పూర్వాషాఢా నక్షత్ర మగుటచే సదావర్షము. బ్రహ్మయోగ ఫలితము. వినాశనము గరజికరణ ఫలితము దుర్భిక్షము. భరణ్యాగ్ని మణ్డలములో పంచమమండలమందు ప్రవేశమగుటచే వృష్టినాశనము. నిర్జల అన్నము. ఉంద్రాదారజలరాశి. పగలు ఆర్ద్రాప్రవేశమగుటచే సస్యనాశనము. మాధ్యాహ్నమందు ప్రవేశమగుటచే స్వల్పవృష్టి. ఈ ఫలితములు ఆంధ్రదేశమునందు ప్రశస్తము.

* మకర సంక్రాంతి *

శ్లో. త్రిశిరం ద్విముఖం చైవ చతుర్హస్తం త్రినేత్రకం । అష్టకర్ణం రక్తదన్తం లంబభ్రూ దీర్ఘనాసికం ॥
అష్టబాహుం ద్విపాదంచ వికృతం కృష్ణవర్ణకం, శతయోజన మాత్రత్వం విస్తీర్ణం ద్వాదశస్మృతం ॥
ఏవం రూపం సువిజ్ఞేయం సంక్రాన్త్యాః పురుషలక్షణం.

పుష్య బహుళ ప్రతిపత్తు గురువారము ది 14–1–1960 సాయంత్రం ఘం 6–59 లకు రవి మకర రాశి ప్రవేశము. ఫలితములు ఈ సంక్రాంతి పురుషునకు మందాకినీ నామము. గంధర్వులకు హాని. నింబోదక స్నానము. రాజులకు అరిష్టం రోగబాధలు. విచిత్ర వస్త్రము యుద్ధము. కుంకుమ గంధము స్త్రీలకు అరిష్టము, వకుళ పుష్పము దుర్భయము. రజిత భూషణం గదాభరణం. నీలమణి నాశనము. తామ్రపాత్ర లోహ నాశము భక్ష్యాహారము ప్రజాపీడా, ఖడ్గాయుధము అయోనాశము. వరాహ వాహనము రాజులకు పీడ. పీత ఛత్రము ఆర్యులకు హాని. ఉత్తర దిగ్యానము. ఉత్తర వలి నాశనము. పద్మధారణ రాజులకు దేశములకు హాని. అజా చేష్ట. శలాంగన జనులకు అరిష్టము. చూత ఫలభక్షణము. కృష్ణము అరిష్టము. ఊర్ధ్వ స్థితుడు ప్రజలకు సుఖము. కాలఫలము శూద్రులకు హాని. కృష్ణపక్షఫలము సుభిక్షం క్షేమారోగ్యములు జంతువులకు అభయము. ప్రతిపత్తిథిఫలము శుభము. వారఫలము. సుభిక్షము క్షేమారోగ్యములు. సువృష్టి సస్యవృద్ధి. మిక్కిలి సౌఖ్యము. లగ్నఫలము భూమి జల సమృద్ధము. ముహూర్త ఫలము భయ రోగములు.

వరాహ వాహనము

సంక్రాంతి పురుషునిచే వాడబడిన స్నానవస్త్ర ఆహారద్రవ్యాదులను ప్రజలు వదలివేయవలెను. ఈ సంవత్సరము వాడకూడదు. సంక్రాంతిరోజున యథాశక్తి ఫలములు, గుమ్మడి, విసనికర్రలు, బంగారము, వస్త్రములు, నెయ్యి, నూనె, చెరకు, గోవులు, ధాన్యము వగైరా దానములు ప్రశస్తములు, శ్రేయోదాయకములు. ఈ దానములు ఆచరించుటచే సంక్రాంతిపురుషునిచే వాడబడిన ద్రవ్యాదులను వాడినను దోషము లేదు.

* సౌరమానార్ఘ *

మేష, మిథున, కర్కాటక, సింహ, తులా, వృశ్చిక, మకర, కుంభ, మీన మాసములు ధరలు సమానము.

వృషభ, ధనుర్మాసములు ధరలు శూన్యము.

కన్యామాసము ధరలు అధికము.

* చాంద్ర మానార్ఘ *

చైత్ర, ఆషాఢ, శ్రావణ, ఆశ్వయుజ, కార్తీక, మార్గశిర, మాఘ మాసములు ధరలు సమానము.

వైశాఖ, భాద్రపద, పుష్య, ఫాల్గుణ మాసములు ధరలు అధికము.

జ్యేష్ఠమాసము ధరలు మధ్యమము.

* చాంద్ర తిథివారనక్షత్ర సమ్మేళన ఫలితములు *

జ్యేష్ఠ శుక్ల ప్రతిపత్తు ఆదివారము అగుటచే (ది 7-6-1959) దుర్భిక్షము, యుద్ధములు, రోగభయములు, రాజులు క్రోధముఖులై ప్రమత్తులగుదురు.

1-7-1959 ఆషాఢశుద్ధ పంచమీ శనివారమగుటచే, తాపము.

14-7-1959 ఆషాఢశుద్ధ నవమీ చిత్రా, స్వాతీ నక్షత్రములు కలయికవలన సర్వసస్యసమృద్ధి, వాయువు బాగుగా వీచును.

30-7-1959, 31-7-1959 ఆషాఢ బహుళ దశమీ గురువారము, ఏకాదశీ శుక్రవారము రోహిణీ నక్షత్ర కలయికవలన సర్వసస్యసమృద్ధి, మధ్యము ఫలితములు.

28-1-1960 పుష్యబహుళ అమావాస్యా గురువారముచే సస్యసమృద్ధి.

చైత్ర, వైశాఖ, జ్యేష్ఠ మాసములు ఆశ్లేషానక్షత్రముకంటె మఘానక్షత్రము తగ్గుటచే అల్పవృష్టి, ధరలు తగ్గుట, దుర్భిక్షము, సస్యనాశనము. ఆషాఢమాసమునుంచి ఫాల్గుణమాసము చివరవరకు మఘానక్షత్రము అధికమగుటచే సస్యవృద్ధి, సుభిక్షము. ధరలు అధికము, సువృష్టి.

* పుష్కర నిర్ణయము *

20-8-1959 గురు వృశ్చికరాశి ప్రవేశముచే భీమనదీ పుష్కరారంభము.

* మౌఢ్య నిర్ణయము *

శ్రావణబహుళ పంచమీ ఆదివారము ది 23-8-1959 నుంచి భాద్రపద శుద్ధ తృతీయా శనివారము 5-9-1959 వరకు పశ్చాదస్తమిత (పడమర దిక్కునందు శుక్రుడు అస్తమించిన), శుక్ర మూఢమి. కార్తిక బహుళ నవమీ మంగళవారము ది 24-11-1959 నుంచి మార్గశిర బహుళ ద్వితీయా గురువారము ది 17-12-1959 వరకు పశ్చాదస్తమిత (పడమరదిక్కునందు గురుడు అస్తమించుటచేనైన) గురు మూఢమి. ఈ చెప్పబడిన రోజులకు 3 రోజులు ముందు వెనుకను శుభకార్యములు చేయరాదు.

శ్రీ జగజ్జననీ ప్రసీదతు

చల్లపల్లి ఇక్షుయన్త్రి (షుగర్ మిల్) సంస్థాపకులు, చైర్మన్, బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ అయిన మహారాజరాజశ్రీ శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామప్రసాద్ బహద్దర్, ఎం. ఎల్. ఏ. గారి వంశ ప్రశంసా

శ్లో॥ కల్లోలకల్లోలినీశకన్యా కటాక్ష హల్లీసకరంగవల్లీ 1
ఉల్లాసినీ సాధుబుధప్రజానాం శ్రీ చల్లపల్లీతి పురీమతల్లీ॥

తామిన్దీకరపద్మ గానవయాశ్రద్ధా నితాన్తానిధూః
సాంద్రోదగ్రామహాపన్ద్రి చన్దకలసత్తా గాగ్రిష్యపి రభ్రమోః
పద్మాకాన్త పగారవిన్ద యుగళీ సమ్బన్ధగాత్య్రశ్చితా 2
శేచల్లాస్వయా దాగధినిపుణాయాః త్మ్యాపాలకాశ్యాకతి.

తస్యాజ్యజ్ఞీద్వ్యాభవిరః ప్రయే భూత్పయాః పయోధేరివ పూర్ణచన్ద్రః 3
యస్యోదయే విశ్వమభూత్ప్రసన్నమ్ పరం వృద్ధిభరంబభార.

యేర్లగడ్డ మల్లికార్జున ప్రసాదనామ భూమీశ్వరః । ప్రపఞ్చ నిర్భర ప్రశస్తిభాస్వరః
రాజశేఖర ప్రసాదతః ప్రసిద్ధవైభవో । రాజశేఖరస్య పాదపఙ్కజో విరాజతే॥ 4
తస్యాత్మజోఽక్కినీన్ద్రాజా రాజవిద్యావిశారదః । పితామహేన సదృశస్సర్వైర్ధర్మైర్విరాజతే॥ 5

తత్పుత్రశ్శివరామ భూపతిమణి ర్విద్యాప్రవీణస్సుధీః
పిత్రాజ్ఞాపరిపాలకోఽనిశమసౌ న్యాయప్రధానప్రభుః
రాజా సజ్జనపూజక స్సుహృదయః రాజ్యశ్రియా రాజతే॥ 6

కృష్ణాతీర నివాస భూమిపయుతే శ్రీ చల్లపల్లీపురే
శ్రీమత్యర్ధ్యనృపోత్తమస్య భవనే హార్మ్యేచ సింహాసనే శ్రీమాన్వై శివరామభూపతిమణిర్దుర్గామ్బయా
రాజతే॥ 7

దుర్గాదేవీనృపతివినుతా రాజసద్మస్థితా సా దద్యాత్సౌఖ్యం సకలఫలదా రాజ్యలక్ష్మీప్రభోస్తే
పుత్రశ్రేష్ఠాన్ పాలయతు సదా వంశవృద్ధిం దధానా దేవైః పూజ్యాస్వభిమతఫలం చాదరాద్దీయతాం వః॥ 8

హేవలంబ్యాఖ్యవర్షేతు మార్గశీర్షేఽసితేతిథౌ । పంచమ్యాం సౌమ్యవారేచ నక్షత్రేచ బృహస్పతౌ,
నక్షేత్రాగారయుక్తాయాం యద్గ్రామోఽభూత్స్వపితేతుకః । శివరామప్రసాదేనరాజ్ఞా సంతోషదాయినా,
లక్ష్మీపురేవిజయతే శర్కరాభుక్తిదాయినీ । యథావసుంధరా తిష్ఠేత్తిష్ఠేదాచంద్రతారకం,
బాంధవైస్సహితోరాజా జాయయాచైవపుత్రకైః । పుత్రీభ్యాంసహితస్సద్భిస్సోదరేణచ సంయుతః,
శతంజీవేచ్ఛరదః వర్ధమానస్సదాధనైః । యావద్భూమండలం తిష్ఠేత్తిష్ఠేదస్య చ సంతతిః,

యేకేచయత్రభాగస్థాః యేనిర్మాణేవ్యవస్థితాః। తేషామప్యభివృద్ధిశ్చ భూయాదా పుత్రపౌత్రికః॥

* దైవజ్ఞ వంశావళి *

శ్లో. శ్రీశైల ప్రాన్తదేశేషు గ్రామాష్టక మభూత్పురా। అమ్మాపురాది గ్రామేషు సంస్థితాఽజ్కవంశజాః॥
తేషాంవరిష్ఠః పూర్వస్మిన్ శ్రీగిర్యాఖ్యస్సుధీర్బభౌ। శ్రీశైలస్థ స్తథశ్చక్రే మల్లికార్జునమీశ్వరం॥

శ్లో. తత్సూనురాసీన్మహనీయకీర్తిః। మల్లేశ్వరః పణ్డితసార్వభౌమః॥
తత్పుత్ర ఏవాభిజనైశ్చ సేవ్యః। నృసింహశాస్త్రీ నిఖిలాగమజ్ఞః॥
నృసింహశాస్త్రిణః పుత్రో। మల్లీశ్వరబుధో మహాన్। వేదవేదాంగతత్వజ్ఞో। దైవజ్ఞః ప్రథితో భువి॥
పట్టాభిరామ విబుధో భువిత త్తనూజః। విద్యాఘరత్న ఖనిరా త్తపుమరసారః యజ్వాసీద్విబుధ స్తదా
త్మజ సుధీశ్రీ వేజ్కటేశాభిధః। పఞ్చాంగాన్ వసువేదవత్సరకృతః దివ్యద్యసందీవ్య తే॥
శివరామప్రసాదేన దశాబ్దాధిక రక్షితః। వేంకటేశ్వర సిద్ధాంతిపుత్రేణాకారి పంచాంగం।
ఇత్థంయన్త్రాభివృద్ధ్యర్థం సుబ్రహ్మణ్యేనశాస్త్రిణా। ప్రతిశారద పంచాంగ రచనా క్రియ తేధునా॥

* పంచదార వివరణము *

పంచదార యనునది చెరకునుంచి సిద్ధమగుట సర్వజనవిదితము. ఈ చెరకును సంస్కృతభాష యందు "ఇక్షు" అని నుడివెదరు. మన భారతీయులు ఇక్షు యొక్క ప్రాముఖ్యమును బాగుగా తెలుసు

వన్నారు. 'ఇష్యతే౽సామాధుర్యాదితి ఇక్షుః' అనగా మాధుర్యముచే కోరబడునది అని అర్థము. పాణిని తన వ్యాకరణశాస్త్రమునందు ఇక్షు శబ్దముకొరకు "ఇషేఃక్సుః" అను ఉణాదిసూత్రమును రచించెను. ఆర్యులు వారి ప్రధానదేవతలైన గణపతి, మన్మధుడు, పరదేవతలకు నైవేద్యమునందు ఇక్షువికారమైన గుడమును (బెల్లమును), పంచదార (చక్కెర) లను ఉపయోగించుటయేగాక వారి హస్తమునందు ఇక్షు దండమును ఉంచి ధ్యానించెడివారు.

అష్టభుజగణపతి ధ్యానమునందు, (ఎ) బీజాపూరము = నిమ్మపండు లేక దబ్బపండు = ఖనిజలవణములు. (బి) గదా = Mace = నలగకొట్టు సాధనము. (సి) ఇక్షుకార్ముకము = చెరకు ధనస్సు Sugarcane. (డి) చక్రము = Wheel = తిరుగునది. (ఇ) అబ్జము = శంఖము (ధ్వనికి ఉపయోగించునది). (ఎఫ్) పాశము = Chain = గొలుసు. (జి) ఉత్పలము = Lotus = యెఱ్ఱకలువ (నీటియందు పుట్టిన సాధనము). (హెచ్) వ్రీహ్యగ్రము = ధాన్యవిశేషము నసబడు 8 పదార్థములను హస్తములయందు ధరించినటువంటిన్నీ, రత్నకలశము, వల్లభతో ప్రకాశించుచున్నటువంటిన్ని, ప్రపంచముయొక్క ఉత్పత్తి, లయ, స్థితులకు కారణమైన విఘ్నేశ్వరుడు ఇష్టమును ఇచ్చుగాక అని ధ్యానించిరి.

చతుర్భుజాత్మకమైన పరదేవతా ధ్యానమునందు, (ఎ) పుండ్రేక్షు = Saccharum officinarum (తెల్లచెఱకు). (బి) పాశ = Chain గొలుసును. (సి) అంకుశ = Hook నియమించుదానిని. (డి) పుష్పబాణ = భిన్నభిన్నోత్పత్తికి కారణములైన పుష్పములను బాణస్థానముగాను, హస్తములయందు ధరించినటువంటిన్ని నాలుగు భుజములు కలిగినటువంటిన్ని, చంద్రకళను ధరించినటువంటిన్ని, ఉన్నతము

లైన (కుచములు) Mommas or Paps పోషక పదార్థములను ధరించినటువంటిన్ని, కుంభమధ్యములతో సమానమైన కాంతిగల జగన్మాతకు నమస్కారములు అని స్తోత్రముచేసిరి.

మన్మధుని ఇక్షుసాయకుడు, ఇక్షుధన్వుడు, ఇక్షుశరాసనుడు, చక్కెర విలుకాడు, చెరకువిలుకాడు అనియు Alligator flag = నక్రధ్వజుడనియు, వర్ణించిరి.

ఇక్షురసముతో శివునికి అభిషేకమును చేసిన విశేషపుణ్యము కలుగుననిరి. ఇంతేగాక సప్తసముద్రములను వర్ణించి వానిలో ఇక్షుసముద్రమును వర్ణించినారు. ఇది ఆహార విశేషములయందు ముఖ్యమని గ్రహించి దైవిక, పైతృక, కర్మ విశేషములయందు కనీసము బెల్లపుముక్కను నివేదించుచుండిరి. ఇది సాత్వికాహారము. ఈ చెరకులోని రకములు ప్రాచీనకాలమున 11 వున్నట్లుగా తెలియుచున్నది. పాశ్చాత్యుల చేతను మూలజాతులు 4 రకములుగా చెప్పబడినవి. వీనియొక్క నామములు సార్థకములు. ఇక్షుగంధ, ఇక్షు, ఇక్షుకః, ఇక్షురః = Saccharum Spontaneum అని పిలువబడునది హిందూదేశమునందు అడవిజాతికి చెంది స్వతస్సిద్ధమైనది. అతి ప్రాచీనము. ఇక్షునేత్రము, ఇక్షుమూలము, ఇక్షువాటికా ఇక్షువాటీ అనిపిలువబడు రకములున్నూ కలవు. ఇక్షువల్లరీ, ఇక్షువల్లీ = The common yellow cane బంగారు తీగెలున్నూ, ఇక్షునాళికా = Purplemorunt నల్ల చెరకున్నూ, పుండ్రః (పుండ్రభేదనే) భేదములనుండి ఉత్పన్నమయినది = Powndia అనునదియు, కాంతారః (కామ్యత ఇతికాంతారః) Java, Red variety. రసాలః (రసేన అల్యత ఇతిరసాలః) రసముచే పర్యాప్తమయినది అనియు. Java cane గాక, ఇక్షుయోని అనియు పుండ్రేక్షువు అనియు పిలువబడు Saccharum officinarum అనునది పసిఫిక్

ద్వీపమునంతను వ్యాపించి రసములో చాలా బలిష్ఠమై సమస్తములైన చెరకుల ఉత్పత్తికి కారణమై మాతృస్థానమైయున్నది. దీనియందు జీవశక్తి, రోగనివారణశక్తియు కలదని పాశ్చాత్యులు గ్రహించి దీనినుండి అనేక జాతులను పరిశోధనలచే ఉత్పత్తి చేయుచున్నారు. శకారం సైనెన్స్, శకారం బార్బరీ శకారం రోబస్టం అనునవి పాశాత్య వ్యవహృతములు. ఇవి ముఖ్యములావు.

ఇక్షుయోని = Saccharum officinarum నుండి P. O. J. 2878 ఉత్పన్నమయినది. మూల జాతులను మాత్రము నామములతో వ్యవహరించిరి. మిశ్రమజాతులు వేలాది సంఖ్యాధికము లగుటచే వానిని ఆయా యిసంఖ్యావాచకములతోనే వ్యవహరించుచుండిరి. P. O. J. 2725, P. O. J. 2878 = ఇక్షుదర్భ. ఇవి గడ్డిజాతి యొక్క సంబంధించినవి. ఇందు పిప్పి తక్కువ, రసము రెక్కువ వుండును. ఇదిగాక ఆయా భూప్రదేశములను బట్టి, యే జాతి అభివృద్ధిగా పెరుగునో అను అంశమును, పిప్పి తక్కువ, రసము యెక్కువ అను అంశమును, దీనినుండి పంచదార అధికముగా పొందవచ్చునను అంశమును ప్రస్తుతము మన భారతదేశమునందు కోయంబత్తూరులో పరిశోధింపబడుచున్నది.

సర్ సి. యస్. వెంకట్రామన్ గారి ప్రస్తుత పరిశోధనల ప్రకారము ఆంధ్రదేశమునందు P. O. J. 2725, C. O. 243, 213, 244 రకములనుంచి ఉత్పన్నములయిన C. O. 527. P. O. J. 2878, C. O. 240 లున్నూ ఈరకములనుండి ఉత్పన్నమైన C. O. 419, C. O. 449 అనునవి వాడబడుచున్నవి. చల్లపల్లి షుగర్స్ లిమిటెడ్ నందు C. O. 527 వాడబడుచున్నది. ఇది ఈ భూప్రాంతమునకు వ్యవసాయానుకూల

మని మన ఆంధ్రప్రదేశ్ చెఱకు పరిశోధశాలయందు మైన అనకాపల్లియందు నిర్ణయించబడినది.

ఈ చెరకురసమునందు పంచదార యనునది భూసారమునుండి స్వతస్సిద్ధముగా ఉత్పన్నమగును. దానిని సంరక్షించుటకు పిప్పి, Chlorophyll అనబడు హరితపదార్థము, ఆవుపచ్చనిదియు, నీటియందు కరగని పదార్థమును, మాలిన్యమును వుండును. దీనిని రసముతీసిన వెంటనే పిప్పి ఇక్షువణము అను మాలిన్యము తొలగిపోవును. తరువాత దీనిని ఖనిజలవణములైన సున్నము, గంధకములతో మిశ్రమము చేసి ధన ఋణధ్రువములతో ఉత్పన్నమైన విద్యుచ్ఛక్తివలన తప్తముచేసి మిగిలిన 2 రకములైన ఇక్షువికార, ఇక్షుపాకములను Molasses మాలిన్యములను పోగొట్టి శుద్ధపరచి నిజమైన పంచదారను నిలవయుంచు కొనుటకు వీలుగా చేసి మన ఫ్యాక్టరీ మనకు ఇచ్చుచున్నది.

కాళిదాసాది మహాకవులు కావ్యములందు ఇక్షువును విశేషముగా వర్ణించుటయేగాక దీని రసము తీయునపుడును, దీనిని భూమియందు విత్తనము వేయునప్పుడును, దీనిని వేయు భూమిని ట్రాక్టర్స్ వగైరాలతో దున్నునప్పుడును, దీని రసమును తప్తముచేసి పాకము చేయుటకున్ను, దీని Boiler లో అగ్నిని ప్రతిష్ఠించుటకున్ను, దీనిని వర్తకులకు ఇచ్చుటకున్ను, దీనిని నూతనముగా ఆస్వాదించుటకు, దీనిని నూతనముగా పరీక్షించుటకు జ్యోతిశ్శాస్త్రవిశేషములైన, తిధి వార నక్షత్రాదిగణనమును ప్రత్యేక ప్రత్యేకములుగా చెప్పిరి.

ఆర్యుబుధ్కులయందు శర్కర (పంచదార) విశేషముగా చెప్పబడినది. శర్కరా అను సంస్కృత

శబ్దమునుంచి Sugar, Saccharum, అను ఇంగ్లీషు లాటిన్ శబ్దములున్నూ, చక్కెర అను తెలుగు, కర్ణాటక, హిందీ శబ్దములు ఉత్పన్నములైనవి. "శౄ విశరణే, శ్లా. హింసాయాం," అనే ధాతువులనుంచి "శ్రః కరన్" అను ఉణాదిసూత్రముచే శర్కరాశబ్దము సిద్ధమైనది. అనగా హింసలేనిది అనిగాని సంఛేదన, సంపీడన, సంశ్లేషణ, సంపాకాదులచే హింసింపబడి శుద్ధపదార్థముగా సిద్ధించినది అనిగాని విరవిరలాడుచూ ప్రకాశించునది అని గాని చెప్ప వీలగును.

ప్రాచీనులు ఈ ఇక్షురసముతో గుడము (బెల్లము) తయారుచేయుటయేగాక 4 రకముల పంచదారను తయారుచేసినట్లు మనకు తెలియుచున్నది. అందు 1 ఇక్షుకాథము అని పిలవబడునది, ఫాణితము అని (ఫణతిద్రవత్వాత్) ఫణగతా కరుగునది అని అర్థము. Raw sugar మెత్తని పంచదార, 2 మత్స్యండీ (మంథంస్యందత ఇతి) స్యందూప్రస్రవణే, పై చెప్పబడినదానికంటే మెల్లిగా కరుగునది. 3 శర్కరా (శీర్యత ఇతి) శౄవిశరణే విరవిరలాడుచు ఇసుకవలె వుండునది. 4. సితా (ధవళవర్ణత్వాత్) తెల్లగా వుండునది Refined Sugar. నాగరికతను పొందింపబడినది అని అర్థము. సితా అనబడు పంచదార 4 రకములలో ముఖ్యమైనది ప్రస్తుతము మన చల్లపల్లి షుగర్సునందు తయారవుచున్నది. "తాశ్శర్కరా అభవన్" అను అర్య (వేదబుక్కు) ప్రాచీనముననే ఈ భేదములు వున్నట్లు ఋజువు చేయుచున్నది. ఇంతేగాక నైవేద్యమున "శర్కరా పాయసాపూప" అను శ్లోకమున్ను, పంచామృతాభిషేకమున పంచదారను గ్రహించుటయు సర్వజన విదితములు. హోమకాలముననూ శర్కర విశేషస్థానము నలంక

రించెను. "శర్కరా గుడహోమేన సర్వకార్యార్థ సాధకః" పంచదారను, బెల్లమును హోమము చేసిన సమస్త కార్యములు సాధ్యములనియూ చెప్పబడినది.

ఈ విధముగా అతి ప్రాచీనకాలమున భారతీయులచే విశేషాదరణను పొందిన Sugar cane భారతదేశమునుంచి మెల్లగా చీనాదేశము చేరినది. అక్కడనుంచి యావత్పాశ్చాత్య దేశములు పర్యటించి పాశ్చాత్య విశేషాదరాభిమానములతో అలంకృతయై మరల భారతదేశమునకు వచ్చినది. ఇప్పుడు మన భారతదేశమునందు పాశ్చాత్యదేశముల విశేషాదరములతోనున్న ఈ చెఱకు మన పురోభివృద్ధికి విశేషముగా సహాకరించుచున్నది. ఇప్పుడు మన భారతదేశమున 178 పంచదార ఫ్యాక్టరీలున్నవి. ప్రప్రథమమున 1903 సంవత్సరమున బీహార్‌నందు Sugar Factory స్థాపించబడినది. ఆంధ్రప్రదేశమునందు 12 Sugar factories వున్నవి. ప్రథమమున షుమారు 1918 ప్రాంతమున సామర్లకోటయందు Refinery బెల్లమునుంచి పంచదారను తీయు ఫ్యాక్టరీ నిర్మించబడినది. తరువాత బొబ్బిలియందు చెఱకునుంచి పంచదారను తీయునది నిర్మించబడినది. ఆటుపిమ్మట ఏటికొప్పాక, అనకాపల్లి అందును వరుసగా 1936 నాటికి కృష్ణాజిల్లా ఉయ్యూరులోను స్థాపించబడినవి. శ్రీ చైర్మన్ వారు వుయ్యూరు ఫ్యాక్టరీ అభివృద్ధికి కారకులని దానియందు ప్రధాన భాగస్వాములని సర్వజన విదితము. లక్ష్మీపురమునందు 12-8-1954 న శ్రీ చైర్మన్ వారిచే శంకుస్థాపితము కాబడి ది 11-12-1957 నందు పంచదార ఫ్యాక్టరీలో పంచదారోత్పత్తి ప్రారంభింప చేయబడినది. ప్రథమ సంవత్సరమున నే 53000 వేల టన్నుల చెఱకు పంచదార రూపమును పొందించబడినది.

చెఱకుయొక్క విశేషప్రాముఖ్యమునుబట్టి ఇక్షుదండములను కొట్టివేసినతరువాత దాని మూలములను చెత్తచెదారముతో దహింతురు. పిమ్మట దున్ని నీరుపెట్టిన వాటి మూలములనుంచి పునః చెఱకు ఉత్పన్నమగును. ఇది వ్యవసాయకులకు బాగుగా అనుభవసిద్ధము. ఈ సంగతిని గురించిన ఆఖ్యాయికలు పురాణగాథలు అనేకములు గలవు. దీనియందు అనుపయోగ పదార్థము లేదనియు నిదర్శనములు పెక్కులు గలవు. అందుచేతనే దీనిరసమునుంచి పంచదారను సృజించి, దీనియందలి పిప్పి (బెండు) పదార్థముచే (పేపరు) కాగితములు చేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. ఇది త్వరలో సిద్ధించిన మన పూర్వపు ఔన్నత్యమును మనము పొందగలము.

ఇంకను దీనినుంచి వివిధోపయోగములు మన శ్రుతి, స్మృతి, పురాణేతిహాసాదుల వలననూ తెలిసికొనవీలగును. ఇక తెలుగుభాషయందు వ్యవహారింపబడు "పంచదార" పంచసారములను శబ్దములకు ఈ క్రింది విధముగా అర్థ వివరణము తెలిసికొనవీలగును. పంచ = అనగా అయిదు, దార = క్రమము అనిగాని ధరించునది అనిగాని అర్థము చెప్పవగును. లేక సారము = సిరాంశము అనగా 5 వ సిరముగా వుండునది అనియు అర్థము. అనగా 5 రకముల ఉపయోగములను కలిగినదియనియు చెప్పవచ్చును. మన్మథునిని చక్కెరవిలుకాడు, చెఱకు విలుకాడు, పంచశరుడు, పంచబాణుడు అని వ్యవహారించుదురు. మన్మధుడు తన అరవిందాది పంచబాణములను (ఇక్షు) చెఱకు ధనుస్సుయందు ఉపయోగించెడివాడు కనుక పంచబాణములకు సిరాంశమైన ధనుస్సునుంచి ఉత్పన్నమైనది గనుక పంచసారము. పంచదార అని వ్యవహారింపబడుచున్నది. చెఱకునుంచి బెల్లమున్ను 4 రకముల పంచదారయు ఉత్పన్నములు కనుక

మొత్తం 5 రకములు ప్రస్తుతము వ్యవహృతములు. ఇంకనూ మూడురకముల మాలిన్యములలో ప్రథమ మాలిన్యమైన బెండునుంచి పేపరు కాగితములు చేయుటయనునది, ఒకరకమైన ఉపయోగము, ఇక్షుపాక ఇక్షు వికారములను Molasses నుంచి షోడాగ్యాస్ల Acid అనుదానిని, ఇక్షుసారము Alcohol అనుదానిని, Wax ను, శుద్ధమైన పంచదారనుండి (Glucose) గ్లూకోజును తయారుచేయునగును. ఇంకనూ ప్రధానోపయోగములు అన్వేషణీయములు. ఇట్టి బహూపయోగములు బహుజనామోదము కలిగిన మన ఫ్యాక్టరీయు, దాని సంస్థాపకులు, దాని భాగస్వాములు, దాని సంరక్షకులు దానియందలి ఉన్నతోద్యోగులు, ఇక్షుశాకటమనియు ఇక్షుశాకినమనియు వ్యవహరింపబడు దానిభూమియు, దానియందలి కార్మికులు, అందరు సర్వతోభివృద్ధిగా వుండుగాకయని సర్వేశ్వరుని ప్రార్థించుచుంటిని.

—లం. వెం. సు. శాస్త్రి

స్వస్తి సర్వేషాం సమస్త సన్మంగళానిభవంతు.

నక్షత్రములు	Stars	ఆంగ్లభాషా ప్రతినామం	రేఖాంశ ప్రమాణము
1. అశ్వినీ	Arietis	బిటాఏరిటిస్	0°.00
2. భరణీ	41 Arietis	41 ఏరిటిస్	13.33
3. కృత్తికా	Alcyone 2	పలోక్మని (ఇటాటారై)	26.66
4. రోహిణీ	Aldebaran 3	ఆల్డిబరాన్	40.00
5. మృగశిరా	1 Orionis	లాంబ్డాఓరియన్	53.33
6. ఆర్ద్రా	Betelguese 7	బెటల్‌గ్యూజ్	66.66
7. పునర్వసూ	Pollux 11	పోలక్స్	80.00
8. పుష్యమీ	Cancri	డెల్టాకాంక్రి	93.33
9. ఆశ్లేషా	Cancri	ఆల్ఫాకాంక్రి	106.66
10. మఘా	Regulus 14	రెగ్యూలస్	120.00
11. పూర్వాఫల్గునీ	Leonis	థీటాలిఓనిస్	133.33
12. ఉత్తరఫల్గునీ	Denebola 15	డెనిబ్	146.66
13. హస్తా	Carvi	డెల్టాకార్వి	160.00
14. చిత్రా	Spica 16	స్పైకా	173.33

నక్షత్రములు	Stars	ఆంగ్లభాషా ప్రతినామం	రేఖాంశ ప్రమాణము
15. స్వాతీ	Arcturus 17	ఆర్క్టూరస్	186°.66
16. విశాఖా	Libra	ఏల్ లైబ్రా	200.00
17. అనూరాధా	Scorpii	డెల్టాస్కార్పి	213.33
18. జ్యేష్ఠా	Antares 18	ఆల్ఫాస్కార్పి	226.66
19. మూలా	Scorpii	45 ఓఫిఐ	240.00
20. పూర్వాషాఢా	Sagittari	డెల్టాసాజిటేరీస్	253.33
21. ఉత్తరాషాఢా	Sagittari	సిగ్మా	266.66
22. శ్రవణం	Altair 20	ఆల్టైర్	280.00
23. ధనిష్ఠా	Delphini	ఆల్ఫా డెల్ఫినీ	293.33
24. శతభిషం	Aquarii	లాంబ్డా అక్వేరియస్	306.66
25. పూర్వాభాద్రా	Markab 23	మార్కబ్	320.00
26. ఉత్తరాభాద్ర	Pegasi	అల్ఫెరాట్	333.33
27. రేవతి	Piscium	మ్యూపిసియం	346.66

నక్షత్రములు	ఊర్ధ్వముఖములు	అధోముఖములు	పార్శ్వముఖములు	
స్థిరనక్షత్రము	రోహి, ఉత్తరాత్ర		చిత్రా	రవి
చర	ధని, శ్ర, శత		స్వా, పున	చంద్ర
ఉగ్ర		భర,మఘా,పూర్వాత్రయ		కుజ
మిశ్ర		కృత్తి, విశా		బుధ
క్షిప్ర	పుష్య		ఆశ్వ, హస్తా	గురు
మృదు			రేవ, అనూ, మృ	శుక్ర
దారుణ	ఆర్ద్రా	ఆశ్లే, మూలా	జ్యేష్ఠా	శని

* వివాహమునకు నక్షత్రములు చూచువిధానము *

అశ్వినీ శతభిషములు అశ్వములు, భరణీ, గజములు. కృత్తిక పుష్య మేకలు, రోహిణి మృగశిర సర్పములు, ఆర్ద్రామూల శునకములు, పునర్వసు ఆశ్లేష మార్జాలములు, మఘ పుబ్బలు ఎలుకలు, ఉత్తర ఉత్తరాభాద్రలు గోవులు, హస్తాస్వాతి ఎనుబోతులు, చిత్రవిశాఖ పెద్దపులులు, అనూరాధ జ్యేష్ఠ లేళ్ళు, పూర్వాషాఢ శ్రవణ కోతులు, ధనిష్ఠ పూర్వాభాద్ర సింహములు, ఉత్తరాషాఢ అభిజిత్తులు ముంగిసలు, ఇట్లు చూచి విరోధ జంతునక్షత్రములుగల స్త్రీ పురుషులకు వివాహము చేయకూడదు. విరోధజంతువులు: కుక్కలు లేళ్ళు, పాము ముంగిసలు, సింహ గజములు, కోతులు మేకలు, గుఱ్ఱములు ఎనుబోతులు, గోవ్యాఘ్రములు, పిల్లులు ఎలుకలు. మహూర్తవిశేషములు తెలుసుకొనదలచిన మాచే రచింపబడిన "జ్యోతిషఫలరత్నాకరం" చూడగలరు.

* స్త్రీ రజస్వల విషయమైన దుష్టతిథి నక్షత్రాదులు *

1, 4, 6, 8, 9, 12, 14, 15, 30 తిథులున్ను, ఆది, మంగళ, శనివారములున్ను, భరణీ, కృత్తికా ఆర్ద్రా, పునర్వసూ, ఆశ్లేషా, మఘా, పూర్వఫల్గునీ, జ్యేష్ఠా, పూర్వాషాఢ, పూర్వాభాద్ర నక్షత్రములున్ను అశుభములు.

* నామాంద్యక్షరమునుబట్టి నక్షత్రముల పాదములు రాసులు *

చూ చే చో ల, అశ్వినీ	మా మి మూ మే, మఘా సింహం	యే యో భా భి, మూలా ధనుస్సు
లీ లూ లే లో, భరణీ మేషం	మో టా టీ టు, పుబ్బా	భు ధా ఫా ఢా, పూర్వాషాఢా
అ, ఈ ఊ ఏ, కృత్తికా	టె; టో పా పి, ఉత్తరా కన్యా	బే; బో జా జి, ఉషా మకరం
ఓ వా వీ వూ, రోహిణీ	పూ షం ణ ఠ, హస్తా	జూ జె జో ఖా, శ్రవణం
వే వో; కా కి, మృగశిరా వృషభ	పే పో; రా రి, చిత్తా	గా గీ; గూ గే, ధనిష్ఠా కుమ్భం
కూ ఘం జ ఛ, ఆర్ద్రా	రూ రే రో తా, స్వాతీ తులా	గో సా సీ సూ, శతభిషం
కే కో హా; హి, పునర్వసూ మిథున	తీ తూ తే; తో, విశాఖా	సే సో దా; ది, పూర్వాభాద్రా
హు హే హో డా, పుష్యమీ	నా నీ నూ నే, అనూరాధా వృశ్చి	దు శ్యం ఝా థా, ఉభా మీనం
డీ డూ డే డో, ఆశ్లేషా కటక	నో యా యీ యూ, జ్యేష్ఠా	దే దో చా చి, రేవతీ

నక్షత్ర హోరాచక్రము $\frac{1}{2}$

రవి	చంద్ర	రవి	చంద్ర
ఉభా 4	భరణి	హ 2	స్వా 3
రే	కృత్తి	చిత్తా	విశాఖ
అశ్వి	రో 1	స్వా 2	అనూ 3
రో 2	ఆర్ద్రా 3	అనూ 1	పూషా
మృ	పున	జ్యే	ఉషా
ఆర్ద్రా 2	పుష్య 3	మూ	శ్ర 1
పుష్య 4	పూఫ	శ్ర 2	శత 3
ఆశ్లే	ఉఫ	ధని	పూభా
మఘ	హ 1	శత 2	ఉభా 3

నక్షత్ర దృకాణ చక్రము $\frac{1}{3}$

మేషం	అశ్వని 1, 3	మఘ 1, 3	మూల 1, 3
వృషభం	రోహిణి 1, 3	హస్త 1, 3	శ్రవ 1, 3
మిథునం	పున 1, 3	విశాఖా 1, 3	పూభా 1, 3
కర్కాటకం	పున 4 పుష్య 1, 2	విశా 4 అనూ 1,2	పూభా 4 ఉభా 1,2
సింహం	అశ్వ 4 భ 1, 2	మ 4 పూఫ 1, 2	మూ 4 పూషా 1, 2
కన్యా	రో 4 మృ 1, 2	హ 4 చి 1, 2	శ్ర 4 ధని 1, 2
తులా	మృ 3, 4 ఆర్ద్రా 1	చి 3, 4 స్వా 1	ధని 3, 4 శ 1
వృశ్చికం	పుష్య 3,4 ఆశ్లే 1	అనూ 3, 4 జ్యే 1	ఉభా 3, 4 రే 1
ధనుస్సు	భ 3, 4 కృ 1	పూఫ 3, 4 ఉఫ 1	పూషా 3,4 ఉషా 1
మకరం	కృత్తికా 2, 4	ఉఫ 2, 4	ఉషా 2, 4
కుమ్భం	ఆర్ద్రా 2, 4	స్వా 2, 4	శత 2, 4
మీనం	ఆశ్లే 2, 4	జ్యే 2, 4	రే 2, 4

నక్షత్రసప్తాంశచక్రం $\frac{1}{7}$

మేషం	అశ్వ 1	రో 4	పుష్య 3,4	ఉఫ 3	విశా 2,3	పూషా 2	శత 1
వృషభం	అశ్వ 2	మృ 1, 2	ఆశ్లే 1	ఉఫ 4	విశా 4	పూషా 3	శత 2, 3
మిథునం	అశ్వ 3	మృ 3	ఆశ్లే 2	హ 1, 2	అనూ 1	పూషా 4	ఉషా 1 శత 4
కర్కాటకం	అశ్వ 4	భ 1	మృ 4	ఆశ్లే 3,4	హ 3	అనూ 2	ఉషా 2 పూభా 1
సింహం	భ 2	ఆర్ద్రా 1	మఘ 1	హ 4	అనూ 3,4	ఉషా 3	పూభా 2, 3
కన్య	భ 3	ఆర్ద్రా 2,3	మ 2	చి 1, 2	జ్యే 1	ఉషా 4	పూభా 4
తులా	భ 4	కృ 1	ఆర్ద్రా 4	మ 3	చి 3	జ్యే 2	శ్ర 1, 2 ఉభా 1
వృశ్చికం	కృ 2	పున 1	మ 1	పూఫ 1	చి 4	జ్యే 3, 4	శ్ర 3 ఉభా 2
ధనుస్సు	కృ 3	పున 2, 3	పూఫ 2	స్వా 1	మూ 1	శ్ర 4	ఉభా 3, 4
మకరం	కృ 4	పున 4	పూఫ 2	స్వా 2,3	మూ 2	ధ 1, 2	రే 1
కుంభం	రో 1,2	పుష్య 1	పూఫ 4	ఉఫ 1	స్వా 4	మూ 3	ధ 3, రే 2
మీనం	రో 3	పుష్య 2	ఉఫ 2	వి 1	మూ 4	పూషా 1	ధ 4 రే 3, 4

నక్షత్ర నవాంశ చక్రం $\frac{1}{9}$

మేషం	ఆశ్వి 1	రో 1	పున 1	మ 1	హ 1	వి 1	మూ 1	శ్ర 1	పూభా 1
వృషభం	ఆశ్వి 2	రో 2	పున 2	మ 2	హ 2	వి 2	మూ 2	శ్ర 2	పూభా 2
మిధునం	ఆశ్వి 3	రో 3	పున 3	మ 3	హ 3	వి 3	మూ 3	శ్ర 3	పూభా 3
కటకం	ఆశ్వి 4	రో 4	పున 4	మ 4	హ 4	వి 4	మూ 4	శ్ర 4	పూభా 4
సింహం	భ 1	మృ 1	పుష్య 1	పూఫ 1	చి 1	అనూ 1	పూషా 1	ధ 1	ఉభా 1
కన్యా	భ 2	మృ 2	పుష్య 2	పూఫ 2	చి 2	అనూ 2	పూషా 2	ధ 2	ఉభా 2
తులా	భ 3	మృ 3	పుష్య 3	పూఫ 3	చి 3	అనూ 3	పూషా 3	ధ 3	ఉభా 3
వృశ్చికం	భ 4	మృ 4	పుష్య 4	పూఫ 4	చి 4	అనూ 4	పూషా 4	ధ 4	ఉభా 4
ధనుస్సు	కృ 1	ఆర్ద్రా 1	ఆశ్లే 1	ఉఫ 1	స్వా 1	జ్యే 1	ఉషా 1	శ 1	రే 1
మకరం	కృ 2	ఆర్ద్రా 2	ఆశ్లే 2	ఉఫ 2	స్వా 2	జ్యే 2	ఉషా 2	శ 2	రే 2
కుమ్భం	కృ 3	ఆర్ద్రా 3	ఆశ్లే 3	ఉఫ 3	స్వా 3	జ్యే 3	ఉషా 3	శ 3	రే 3
మీనం	కృ 4	ఆర్ద్రా 4	ఆశ్లే 4	ఉఫ 4	స్వా 4	జ్యే 4	ఉషా 4	శ 4	రే 4

నక్షత్ర ద్వాదశాంశ చక్రం $\frac{1}{12}$

మేషం	అశ్వి 1	మృ 2	పున 2	ఆశ్లే 2	పూఫ 3	హ 3	స్వా 3	అనూ 4	ఉషా 4	ధ 4
వృషభం	కృ 2	పున 3	ఆశ్లే 3	స్వా 4	జ్యే 1	మూ 1	శ 1	ఉభా 1		
మిధునం	అశ్వి 2	మృ 3	ఆశ్లే 4	పూఫ 4	హ 4	జ్యే 2	పూషా 1	శ్ర 1	ఉభా 2	
కర్కటం	అశ్వి 3	మృ 3	పున 4	ఉఫ 1	చి 1	విశా 1	పూషా 2	శ్ర 2	ఉభా 2	
సింహం	కృ 4	మృ 4	పు 1	చి 2	వి 2	జ్యే 3	శ్ర 3	శ 3	ఉభా 3	
కన్యా	అశ్వి 4	ఆర్ద్రా 1	పుష్య 1	ఉఫ 2	వి 3	పూషా 3	శ 4	ఉభా 4		
తులా	భ 1	రో 1	పుష్య 2	మ 2	చి 3	జ్యే 4	పూషా 4	శ్ర 4	రే 1	
వృశ్చికం	భ 2	రో 2	ఆర్ద్రా 2	మ 3	ఉఫ 3	వి 4	ఉషా 1	ధ 1	పూభా 1	
ధనుస్సు	రో	ఆర్ద్రా 3	పుష్య 3	ఉఫ 4	చి 4	అనూ 1	మూ 1	ధ 2	పూభా 2	రే 2
మకరం	భ 3	ఆర్ద్రా 4	పుష్య 4	మ 4	స్వా 1	అనూ 2	ఉషా 2	పూభా 3	రే 3	
కుంభం	భ 4	రో 4	ఆశ్లే 1	పూఫ 1	హ 1	అనూ 3	మూ 2	ధ 3	రే 4	
మీనం	కృ 1	మృ 1	పున 1	పూఫ 2	హ 2	స్వా 2	మూ 3	ఉషా 2	పూభా 4	

నక్షత్రత్రింశాంశచక్రం $\frac{1}{30}$

కుజ $\frac{5}{30}$ అశ్వి 1, మృ 1, 3 ఆశ్లే 3, 4 మ 1 చి 1, 3 జ్యే 3, 4 మూ 1 ధ 1, 3 శ 3
శని $\frac{8}{30}$ అశ్వి 2,3 రో 4 మృ 4 ఆర్ద్రా 1 ఆశ్లే 2 మ 2,3 హ 4 చి 4 స్వా 1 జ్యే 2 మూ 2,3 శ్ర 4
గురు $\frac{8}{30}$ అశ్వి 4 భ 1 రో 1,3 ఆర్ద్రా 2, 3 పుష్య 3, 4 ఆశ్లే 1 మ 4 పూఫ 1 హ 1, 3 స్వా 2, 3
అనూ 3, 4 జ్యే 1 మూ 4 పూషా 1 శ్ర 1, 3 శ 2, 3 ఉషా 3 శ 1
బుధ $\frac{7}{30}$ భ 2, 3 కృ 3, 4 ఆర్ద్రా 4 పున 1 పుష్య 1, 2 పూఫ 2, 3 ఉఫ 3, 4 స్వా 4 వి 1
అనూ 1, 2 పూషా 2, 3 ఉభా 3, 4 శత 4 పూషా 1 ఉభా 1, 2
శుక్ర $\frac{5}{30}$ భ 4 కృ 1, 2 పున 2, 4 పూఫ 4 ఉఫ 1, 2 విశా 2, 4 పూషా 4 ఉషా 1,2 పూభా 2, 4

గోచారఫలము—తన జన్మరాశి మొ॥ గ్రహమున్న రాశివరకు చూడవలెను.

రవిః 3-6-10-11 రాసులయందుండగా రాజకీయములయందు జయముకలుగును. చంద్రః 1-3-6-7-10-11 రా॥ ఉండగా సర్వకాలములకు శుభమిచ్చును. కుజః 3-6-11 రా॥ శరీరారోగ్యము, భూలాభము, శత్రుజయము కలుగును. బుధః 2-6-7-8-10-11 రా॥ శుభము, జ్ఞానము, తెలివియునిచ్చును. గురుః 2-5-7-9-11 రా॥ ధనము, సంతానము, శుభములను ఇచ్చును. శుక్రః 1-2-3-4-5-8-9-10-12 రా॥ కళత్రము, మృష్టాన్న భోజనమునిచ్చును. శనిః 3-6-11 రా॥ ఇష్టసిద్ధి, శత్రుజయము, ఆరోగ్యము, బంధువృద్ధి కల్గును. మిగతాస్థానములయందుండగా ఈ గ్రహములు కష్టఫలము, ధననష్టము, పీడచేయును. కనుక శాంతి అచరించవలెను. నవగ్రహస్తోత్ర పారాయణ శాన్తికరము.

* వాస్తుపురుషస్థితి *

భాద్రపద ఆశ్వయుజ కార్తిక మాసములయందు తూర్పుశిరస్సుగాను, మార్గశిర పుష్య మాఘ మాసములయందు దక్షిణ శిరస్సుగాను, ఫాల్గుణ చైత్ర వైశాఖ మాసములయందు పశ్చిమ శిరస్సుగాను, జ్యేష్ఠ ఆషాఢ శ్రావణ మాసములయందు ఉత్తర శిరస్సుగాను, వాస్తు పురుషుడు ఎడమప్రక్కను శయనించియుండును. ఆయా మాసములలో ఇతనిదృష్టి ప్రసరించిన దిక్కులందున్ను, పాదములున్న దిక్కునందున్ను గృహము (ఇల్లు) కట్టరాదు.

	* అమృతయోగములు *	* మరణయోగములు *
ఆది	రో-ఉత్తరా-ఉషా-ఉభా-హస్తా-రేవతీ-శ్రవ-మూల	—— అనూ-జ్యే-మ-విశా-ధని
సోమ	మృగ-స్వాతీ-రేవతీ-పుష-శ్రవ	—— విశా-కృ-మ-పూభా-ఉషా
మంగళ	రోహి-మూలా-అశ్వి-ఉఫ-ఉషా-ఉభా	—— శత-ఆర్ద్ర-విశా-పూభా
బుధ	పూషా-పూఫ-పూభా-కృ-ఉఫ-ఉషా, ఉభా	—— ధని-మూలా-రే-అశ్వి-హ
గురు	అశ్వి-పుష్య-స్వా-మ	—— రో-శత-ఆర్ద్ర-విశా-పూఫ
శుక్ర	మూ-హ-రే-అనూ-స్వా-ఉఫ-ఉషా-ఉభా-అశ్వ	—— పుష్య-రో-జ్యే-శ-మ-ఆశ్రే
శని	మ-స్వా-కృ-రో-శత	—— ఉఫ-హ-చి-ఉషా-పూభా-ఉభా-రే

ధ్వాంక్ష, వజ్ర, ముద్గర, యోగముల ప్రారంభము నుంచి 2 గంటలున్నూ, లంబయోగములో గం. 1-36 ని. లున్నూ గదాయోగములో గం. 0-24 ని. లున్నూ కాల, ముసలయోగములలో గం. 0-24 ని. లున్నూ వదలివేసి మిగతాగంటలు అవసరమునుబట్టి వాడుకొన వచ్చును. కాలదండ, ధూమ్ర, చర, రాక్షస, మృత్యు, ఉత్పాతములు ఎల్లప్పుడు వదలవలెను.

* ప్రయాణమునకు ఆనందాది యోగములు *

ఆ	సో	మం	బు	గు	శు	శ	
అశ్వి	మృ	ఆ	హ	అ	ఉ	పూ.షా	ఆనందయోగము-కార్యసిద్ధి
భ	ఆ	మ	చి	జ్యే	అ	పూ	కాలదండయోగము-కార్యహాని
కృ	పున	పూ	స్వా	మూ	శ్ర	ఉ	ధూమ్రయోగము-సౌమ్యనష్టము
రో	పు	ఉ	వి	పూ	ధ	రే	ధాత్రీయోగము-కార్యసిద్ధి
మృ	ఆ	హ	అ	ఉ	శ	అ	సౌమ్యయోగము-సర్వసౌఖ్యము
ఆ	మ	చి	జ్యే	అ	పూ	భ	ధ్వాంక్షయోగము-కార్యహాని
పున	పూ	స్వా	మూ	శ్ర	ఉ	కృ	ధ్వజయోగము-కార్యసిద్ధి
పు	ఉ	వి	పూ	ధ	రే	రో	శ్రీవత్సయోగము-లాభము
ఆ	హ	అ	ఉ	శ	అ	మృ	వజ్రయోగము-కార్యహాని
మ	చి	జ్యే	అ	పూ	భ	ఆ	ముద్గరయోగము-కలహము
పూ	స్వా	మూ	శ్ర	ఉ	కృ	పున	ఛత్రయోగము-స్త్రీలాభము
ఉ	వి	పూ	ధ	రే	రో	పు	మిత్రయోగము-సన్మిత్రలాభము
హ	అ	ఉ	శ	అ	మృ	ఆ	మానసయోగము-కార్యలాభము
చి	జ్యే	అ	పూ	భ	ఆ	మ	పద్మయోగము-ఐశ్వర్యము

ఆ	సో	మం	బు	గు	శు	శ	
స్వా	మూ	శ్ర	ఉ	కృ	పున	పూ	[illegible]యోగము—ఉపవాసము
వి	పూ	ధ	రే	రో	పు	ఉ	ఉత్పాతయోగము—ద్రవ్యనాశము
అ	ఉ	శ	అ	మృ	ఆ	హ	మృత్యుయోగము—సర్వదర్శనము
జ్యే	అ	పూ	భ	ఆ	మ	చి	రంధ్రయోగము—అవమానము
మూ	శ్ర	ఉ	కృ	పున	పూ	స్వా	సిద్ధయోగము—కార్యసిద్ధి
పూ	ధ	రే	రో	పు	ఉ	వి	శుభయోగము—[illegible]
ఉ	శ	అ	మృ	ఆ	హ	అ	అమృతయోగము—కార్యసిద్ధి
అ	పూ	భ	ఆ	మ	చి	జ్యే	ముసలయోగము—దుఃఖము
శ్ర	ఉ	కృ	పున	పు	స్వా	మూ	గదాయోగము—చెఱుపు కలుగును
ధ	రే	రో	పు	ఉ	వి	పూ	మాతంగయోగము—ఐశ్వర్యలాభము
శ	అ	మృ	ఆ	హ	హ	ఉ	రాక్షసయోగము—మిత్రకలహము

ఆ	సో	మం	బు	గు	శు	శ	
పూ	భ	అ	ఘ	చి	జ్యే	ఆ	చరయోగము–పూర్వార్ద్రా శ్రవణము
ఈ	కృ	పున	పు	స్వా	మూ	శ్ర	స్థిరయోగము–సభాశుభ ప్రశమము
రే	రో	పు	ఈ	వి	పూ	ధ	శర్మహాయోగము–ఉత్తమము.

* హోరాచక్రము—పగటి హోరలు ఘంటలు *

	6	7	8	9	10	11	12	1	2	3	4	5
ఆదివారం	ర	శు	బు	చ	శ	గు	[illegible]	ర	శు	బు	[illegible]	శ
సోమవారం	చ	శ	గు	కు	ర	శు	బు	చ	శ	గు	కు	ర
మంగళవారం	కు	ర	శు	బు	చ	శ	గు	కు	ర	శు	బు	చ
బుధవారం	బు	చ	శ	గు	కు	[illegible]	శు	బు	చ	శ	గు	కు
గురువారం	గు	కు	ర	శు	బు	చ	శ	గు	కు	ర	శు	బు
శుక్రవారం	శు	బు	చ	శ	గు	కు	ర	శు	బు	చ	శ	గు
శనివారం	శ	గు	కు	ర	శు	బు	చ	శ	గు	కు	ర	శు

* రాత్రి హోరలు—ఘంటలు *

ఆదివారం	గు	కు	ర	శు	బు	చ	శ	గు	కు	ర	శు	బు
సోమవారం	శు	బు	చ	శ	గు	కు	ర	శు	బు	చ	శ	గు
మంగళవారం	శ	గు	కు	ర	శు	బు	చ	శ	గు	కు	ర	శు
బుధవారం	ర	శు	బు	చ	శ	గు	కు	ర	శు	బు	చ	శ
గురువారం	చ	శ	గు	కు	ర	శు	బు	చ	శ	గు	కు	ర
శుక్రవారం	కు	ర	శు	బు	చ	శ	గు	కు	ర	శు	బు	చ
శనివారం	బు	చ	శ	గు	కు	ర	శు	బు	చ	శ	గు	కు

